క్లుప్తంగా

టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి



వినుకొండ(నూజెండ్ల): నూజెండ్ల మండలం ములకలూరు ఎస్సీ కాలనీ నుంచి 20 కుటుంబాలు టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి చేరారు. స్థానిక యువ నాయకులు మందా కోటేశ్వరరావు ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. వారందరికీ ఎమ్మెల్యే బొల్లాబ్రహ్మనాయుడు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారికి తగిన ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. అందరూ పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పార్టీ మండల కన్వీనర్ నక్కా నాగిరెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ బత్తుల వెంకటేశ్వర్లు యాదవ్, సొసైటీ చైర్మన్లు పారా వెంకటేశ్వర్లు, పొట్లపల్లి పిచ్చిరెడ్డి, కంచర్ల బాబు తోపాటు మండలస్థాయి నాయకులు ఉన్నారు.

పాలపాడులో ఫీవర్ సర్వే

నరసరావుపేట రూరల్: పాలపాడులోని ఎస్సీ కాలనీలో మంగళవారం వైద్య సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహించారు. కాలనీలో జ్వరపీడితులు అధికంగా ఉండటంతో వైద్య సిబ్బంది ప్రత్యేక క్యాంప్ నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి జ్వరంతో బాధపడుతున్న వారికి వైద్య పరీక్షలు జరిపారు. ఎంఎల్‌హెచ్‌పీ ఎం.నాగేశ్వరరావు, ఏఎన్‌ఎం సుశీల, ఆశ వర్కర్లు పాల్గొన్నారు. అలాగే గ్రామంలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని చేపట్టారు. దోమలు వ్యాప్తి చెందకుండా డ్రెయిన్‌లు శుభ్రం చేశారు. నీరు నిలిచి ఉన్న చోట దోమల వృద్ధి చెందకుండా ఆయిల్‌బాల్స్ వదిలారు. బ్లీచింగ్ చల్లి బావుల్లో క్లోరినేషన్ చేశారు. గ్రామసర్పంచ్ సైకం సత్యనారాయణరెడ్డి పర్యవేక్షించారు.

కార్డులు సద్వినియోగం చేసుకోండి

శావల్యాపురం: స్వయం సహాయక సంఘాల్లోని మహిళ సభ్యులు గుర్తింపు కార్డులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా డీఆర్‌డీఏ పీడీ బి.బాలునాయక్ అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మహిళా సభ్యులకు డిజటల్ గుర్తింపు కార్డులు పంపిణీ నిర్వహించారు. ఈసందర్భంగా పీడీ మాట్లాడుతూ తొలి విడతలో జిల్లాలో శావల్యాపురం, నూజెండ్ల మండలాలను పైలట్ ప్రాజెక్టు మండలాలుగా ఎంపిక చేసి మహిళా సభ్యులకు గుర్తింపు కార్డులు అందజేస్తున్నట్లు చెప్పారు. అనంతరం మహిళా సభ్యులకు గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఈపూరు మార్కెటు యార్డు చైర్మన్ చుండూరి వెంకటేశ్వర్లు,ఎంపీడీవో పేరుమీనా సీతారామయ్య, మండల సమాఖ్యా అధ్యక్షురాలు గంజినబోయిన నారాయణమ్మ, వరలక్ష్మి, ఏపీయం జి.వాసుబాబు, సీసీలు ఖాజావలీ, బేబి రాణి, రమాదేవి వీవోఏలు పాల్గొన్నారు.

క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో రాణించాలి

చిలకలూరిపేట: విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో రాణించినప్పుడే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని సినీ దర్శకుడు అనిల్ రావిపూడి తెలిపారు. రోటరీ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట ఆధ్వర్యంలో లింగినేని ఉమామహేశ్వరరావు స్మారక హైస్కూల్ స్థాయి విద్యార్థుల ఆటల పోటీలను పట్టణంలోని సాదినేని చౌదరయ్య స్కూల్ ప్రాంగణంలో క్రీడా జ్యోతి వెలిగించి అనిల్‌రావిపూడి బుధవారం ప్రారంభించారు. తొలి రోజు త్రోబాల్, ఖోఖో విభాగాల్లో పోటీలు కొనసాగాయి. క్లబ్ అధ్యక్షుడు కాపు వెంకటరావు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో రోటరీ మాజీ గవర్నర్లు డాక్టర్ చిలుకూరి శ్రీరామమూర్తి, జాష్టి రంగారావు, కార్యదర్శి ఆలా వేమనరెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.

వందశాతం కచ్చితత్వం ఉండాలి

యడ్లపాడు: తాజాగా ప్రకటించిన ముసాయిదా ఓటర్ల జాబితాను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలన చేసి తుదిజాబితా వందశాతం ఖచ్చితంగా ఉండేలా బీఎల్‌ఓలు, కార్య దర్శులు చర్యలు తీసుకోవాలని చిలకలూరిపేట నియోజకవర్గ ఎన్నికల అధికారి జి.వసంతబాబు చెప్పారు. యడ్లపాడు -2 గ్రామ సచివాలయంలో ఎన్నికల సూపర్‌వైజర్లు, బీఎల్‌ఓలతో సమీక్ష నిర్వహించారు. సమీక్షలో ఆయన మాట్లాడుతూ గతంలో ఓటర్లు ఇచ్చిన క్లెయిమ్‌లను ఇంటింటి సర్వేలో పరిశీలన చేసి పంపిన మేరకు జాబితాలో మార్పులు జరిగాయా ? లేదా ? అన్న విషయాలను తనిఖీ చేయాలని చెప్పారు. సమీక్షలో డీటీ శ్యామలత, ఆర్ఐ చక్రవర్తి, సీనియర్ సహాయకులు మోజెస్, ఎన్నికల సూపర్‌వైజర్లు, బీఎల్ఓలు పాల్గొన్నారు.

అవినీతే దేశాభివృద్ధికి ప్రధాన అవరోధం

నరసరావుపేట రూరల్: దేశాభివృద్ధికి అవినీతి ప్రధాన అవరోధంగా మారిందని విజిలెన్స్ ఎన్ఫోర్స్‌మెంట్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరెడ్డి తెలిపారు. విజిలెన్స్ అవగాహన వారోత్సవాల్లో భాగంగా సే నో టు కరప్షన్ కమిట్ టు ది నేషన్ అనే అంశంపై సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ దేశ ఆర్థిక, రాజకీయ, సామాజిక పురోగతికి అవినీతి ప్రధాన అవరోధంగా ఉందన్నారు. అవినీతి లేని దేశం ఏర్పాటులో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులకు వ్యాస రచన, క్విజ్, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. పోటీలకు మండలంలోని పలు పాఠశాలల నుంచి వంద మంది విద్యార్థులు పాల్గొన్నారు. విజేతలకు నిలిచిన విద్యార్థులకు ఈనెల 5వ తేదీన విజిలెన్స్ ఎస్పీ చేతుల మీదగా బహుమతులు అందజేస్తామని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి సాంబశివరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయినీ ఎం.పార్వతి, విజిలెన్స్ వ్యవసాయ అధికారి కె.రమణకుమార్ పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు త్యాగ ఫలితమే ఆంధ్ర రాష్ట్రం

ఘన నివాళులర్పించిన ఎంపీ,ఎమ్మెల్యేలు

నరసరావుపేట: అమరజీవి పొట్టి శ్రీరాములు ప్రాణ త్యాగం ఫలితంగానే ఆంధ్రరాష్ట్రం ఏర్పాటైందని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోనే స్థానిక శివుడు బొమ్మ సెంటర్‌లో బుధవారం ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం సందర్భంగా శ్రీరాములు విగ్రహానికి ఎమ్మెల్యే, ఆర్యవైశ్య సంఘ నాయకులు కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ తెలుగు భాషా ప్రయుక్త రాష్ట్ర ఏర్పాటుకు ఆద్యుడు స్వర్గీయ పొట్టి శ్రీరాములు అన్నారు. తెలుగు మాట్లాడే ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం కావాలని 53 రోజులపాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి అమరులయ్యారన్నారు. భాషా ప్రయుక్త రాష్ట్రంగా రాష్ట్ర సాధనకు ఆయన చేసిన కృషి, త్యాగం మరువలేనిదన్నారు. పొట్టి శ్రీరాములు త్యాగాన్ని గుర్తుచేసుకుంటూ రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి అందరూ పునరంకితం కావాలని కోరారు. తెలుగువారు అందరూ ఐకమత్యంగా ఉండి, తెలుగు వారి ఖ్యాతిని ప్రపంచం నలుమూలలా చాటిచెప్పాలని ఆకాంక్షించారు. పొడా చైర్మన్ మిట్టపల్లి రమేష్, బులియన్ మర్చంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కపలవాయి విజయకుమార్, జెడ్పీటీసీ సభ్యుడు పదముత్తం చిట్టిబాబు, పొట్టి శ్రీరాములు సేవా సమితి నాయకులు మిరియాల నరహరిరావు, ఆంజనేయులు, ఆర్యవైశ్య పెద్దలు మేళ్లచెరువు వీరాంజనేయులు, మద్ది రామబ్రహ్మానందరావు, దివ్వెల రామకృష్ణ, చేగు వెంకటేశ్వరరావు, ముతరాజు, గిరిజన, మాదిగ కార్పోరేషన్ డైరక్టర్లు పాలపర్తి వెంకటేశ్వరరావు, కందుల ఎజ్రా, ఐయం.స్వామి, షేక్ కరిముల్లా, అచ్చి శివ కోటి, కోటిరెడ్డి పాల్గొన్నారు.

వినుకొండలో...

వినుకొండ(నూజెండ్ల): ఆంధ్రరాష్ట్ర అవతరణ కోసం తన ప్రాణాలను సైతం త్యాగం చేసిన పొట్టి శ్రీరాములు తెలుగు ప్రజలు మనస్సుల్లో చిరస్థాయిగా ఉంటారని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు.ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావుతో కలసి అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి ఎమ్మెల్యే బొల్లా పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంగా ఉన్న మద్రాసు నుంచి తెలుగువారికి రాష్ట్రం కావాలని 58 రోజులు నిరాహార దీక్ష చేసి ఆంధ్రరాష్ట్రాన్ని సాధించారన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు సౌకర్యవంతంగా పాలనాసౌలభ్యం కోసం మూడు ప్రాంతాల్లో రాజధానులు చేపట్టనున్నట్లు చెప్పారు. అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగాలను స్ఫూర్తిగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో నడవాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డు చైర్మన్ బత్తుల వెంకటేశ్వర్లు యాదవ్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గంధం, బాలిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్‌లు తెల్లాకుల రాజేష్‌ఖన్నా, బేతం గాబ్రియేలు, కౌన్సిలర్లు షేక్ షకీలా, పాపసాని బ్రహ్మయ్య, నంది నరసింహారావు, ములకారామతులసిరెడ్డి, రెడ్డి నగేష్, కొత్తమాసు శివ, కోపెల దేవరాజ్, గూండాల స్వెనోమ్‌లతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు. అనంతరం పాత మార్కెట్ సెంటరులోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఎమ్మెల్యే బొల్లా, మాజీ ఎమ్మెల్యే మక్కెనతోపాటు, ఆర్యవైశ్య సంఘం నాయకులు, వాసవీ క్లబ్, వనితా క్లబ్ సభ్యులతో కలసి నివాలులర్పించారు.

పట్టణంలో...

వినుకొండ టౌన్: ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని పట్టణంలోని పలు సంఘాల ఆధ్వర్యంలో బుధవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని పాత మార్కెట్ వద్ద గల పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం కోసం 58 రోజులపాటు ఆమరణ నిరాహార దీక్ష చేసిన ఆయన త్యాగాన్ని కొనియాడారు. కార్యక్రమంలో వాసవీ కిరాణా మర్చంట్స్ అసోసియేషన్, వాసవీ క్లబ్, వాసవీ వనితా, క్లబ్ వాసవీ సభ్యులతో పాటు పలువురు పాల్గొన్నారు.

ఈపూరులో...

ఈపూరు: స్థానిక ఈపూరు శాఖా గంథాలయంలో ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రంథాలయ అధికారి ములకా గురునాధం ఆధ్వర్యంలో పొట్టిశ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాలులర్పించారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణకోసం పొట్టిశ్రీరాములు చేసిన త్యాగం ఫలితంగా ఆంధ్ర రాష్ట్రం మద్రాసునుంచి హైదరాబాదు తరలివచ్చిందన్నారు. కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు పాఠకులు పాల్గొన్నారు.

తెలుగువారి ఆత్మగౌరవ ప్రతీక పొట్టి శ్రీరాములు

చిలకలూరిపేట: తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీక అమరజీవి పొట్టి శ్రీరాములు అని వైఎస్సార్ సీపీ నాయకులు కొనియాడారు. రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి బుధవారం నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగం ఫలితంగానే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిందని చెప్పారు. ఆ మహనీయుడి స్ఫూర్తి కొనసాగాలనే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తిరిగి రాష్ట్ర అవతరణ దినోత్సవం నిర్వహించేలా చర్యలు తీసుకున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, వైస్ చైర్మన్ కొలిశెట్టి శ్రీనివాసరావు, పార్టీ పట్టణ అధ్యక్షుడు పఠాన్ తలహాఖాన్, కొమరవల్లిపాడు పీఏసీఎస్ అధ్యక్షుడు కొండవీటి ఆంజనేయులు, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు పోలిశెట్టి మస్తాన్‌రావు, కౌన్సిలర్లు బిట్రా రాజేంద్రప్రసాద్, తులం సుధాకర్, మస్తాన్‌వలి, నాయకులు పెరుమాళ్ల సత్యనారాయణ, పెన్నా సాంబశివరావు, కృష్ణుడు తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో..

పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని పాత ప్రభుత్వాసుపత్రి సెంటర్‌లో ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షుడు కేవీఎస్ కృష్ణుడు,కార్యదర్శి దామిశెట్టి నాగేంద్రం, పొత్తూరి బ్రహ్మానందం, మురికిపూడి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. మిత్రా సర్వీస్ సొసైటీ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గడియార స్తంభం సెంటర్‌లోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు కొండ్రముట్ల నాగేశ్వరరావు, బి.శ్రీనునాయక్, మాదాసు పృథ్వీసాయి పాల్గొన్నారు.

బొల్లాపల్లిలో...

బొల్లాపల్లి: మండలంలోని వెల్లటూరు గ్రామంలో వాసవీక్లబ్ వైభవ్ ఆధ్వర్యంలో ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఆర్యవైశ్య ప్రముఖులు బుధవారం నిర్వహించారు. పొట్టిశ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆంధ్రరాష్ట్ర అవతరణ కోసం ఆమరణ నిరాహారదీక్ష చేపట్టి అమరజీవి పొట్టిశ్రీరాములు త్యాగం మరువలేనివని కొనియాడారు. కార్యక్రమంలో ఖజ్జాయం లక్ష్మీనారాయణ, ఎ.నరసింహారావు, ఎం. సత్యనారాయణ, జి. గురివిశెట్టి, కె. రామరావు పాల్గొన్నారు.



నరసరావుపేటలో ఆంధ్ర చరిత్ర ఛాయా చిత్ర ప్రదర్శనను రిబ్బన్ కట్‌చేసి ప్రారంభిస్తున్న ఎంపీ లావు, జిల్లా కలెక్టర్ శివశంకర్, ఎస్పీ రవిశంకర్‌రెడ్డి, ఎమ్మెల్యే గోపిరెడ్డి, జేసీ శ్యామ్ ప్రసాదు



వినుకొండలో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బొల్లా, మాజీ ఎమ్మెల్యే మక్కెన



నరసరావుపేటలో విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి



నాదెండ్లలో పొట్టి శ్రీరాములు, గాంధీ విగ్రహాలకు నివాళి అర్పిస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు



కలెక్టరేట్‌లో ఛాయాచిత్రప్రదర్శన తిలకిస్తున్న జిల్లా కలెక్టర్ శివశంకర్, ఎంపీ లావు, ఎస్పీ



చిలకలూరిపేటలోపొట్టి శ్రీరాములు విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ఆర్యవైశ్య నాయకులు



చిలకలూరిపేటలో వైఎస్సార్ సీపీ కార్యాలయంలో నివాళులు అర్పిస్తున్న నాయకులు

రొంపిచర్ల, గోగులపాడులో అభివృద్ధికి శ్రీకారం

హాజరైన ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి

రొంపిచర్ల: మండలంలోని రొంపిచర్ల, గోగులపాడు గ్రామాల్లో ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిలు బుధవారం పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. రొంపిచర్లలో వాసవీ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అక్కడ నిర్మించ తలపెట్టిన ఆర్యవైశ్య కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అలాగే గోగులపాడు గ్రామంలో రూ.50 లక్షల ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో నిర్మించ తలపెట్టిన సీసీ రోడ్లకు, డ్రెయినేజీలకు శంకుస్థాపనలు చేశారు. రూ.20 లక్షల రూపాయల ఎంపీ నిధులు, మరో రూ.10 లక్షల రూపాయల ఎమ్మెల్యే నిధులతో నిర్మించ తలపెట్టిన చర్చి నిర్మాణానికి, మసీదు ప్రహరీ నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రొంపిచర్లలోని శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఆంధ్రరాష్ట్ర అవతరణ కోసం శ్రీ పొట్టి శ్రీరాములు చేసిన ప్రాణ త్యాగం మరువలేనిదన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోగులపాడు గ్రామంలో రూ.23.70 కోట్లతో సంక్షేమ కార్యక్రమాలు అమలు పరిచినట్లు తెలిపారు. 420 మందికి అమ్మఒడి, 550 మందికి పింఛన్‌లు, 141 మందికి విద్యాదీవెన, 214 మందికి చేయూత తదితర సంక్షేమ పథకాలను అమలు చేశామని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు. క్రిస్టమస్ పండుగ నాటికి చర్చి పైకప్పు పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. రూ. 2.40 కోట్ల రూపాయల వ్యయంతో జలజీవన్, మిషన్ తదితర అభివృద్ధి కార్యక్రమాలను అమలు పరుచుతున్నట్లు ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు తెలిపారు. గ్రామాలకు విచ్చేసిన ఎంపీ, ఎమ్మెల్యేలకు వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు.

ఈ కార్యక్రమాల్లో వైఎస్సార్ సీపీ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు పడాల సాంబశివారెడ్డి, కురుగుంట శ్రీనివాసరెడ్డి, ఖాజావలి, కపలవాయి విజయ కుమార్, బత్తుల రామకృష్ణ, మద్ది రామచంద్రరావు, పడాల చక్రారెడ్డి, గెల్లి చినకోటిరెడ్డి, పచ్చవ రవీంద్రబాబు, తన్నీరు శ్రీనివాసరావు, నక్కా భూమయ్య, తుర్లపాటి కొండలు, దావులూరి అంజయ్య, కల్లం శివారెడ్డి, పునుగోటి నాసరరావు, గుండాల వెంకటేష్, గొడవర్తి వెంకటేశ్వర్లు, అన్నెం పున్నారెడ్డి, మోతుకూరి వెంకటేశ్వర్లు, పునుగోటి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.



కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే

అందరికీ బ్లడ్‌గ్రూపు ఏమిటో తెలిసుండాలి

- కలెక్టరేట్‌లో రెడ్‌క్రాస్‌చే నో యువర్ బ్లడ్ గ్రూపు కార్యక్రమం
- ప్రారంభించిన కలెక్టర్, ఎస్పీ, జేసీ

నరసరావుపేట: ఆంధ్ర రాష్ట్రావతరణ దినోత్సవం సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మీ బ్లడ్ గ్రూపు తెలుసుకోండి (నో యువర్ బ్లడ్ గ్రూపు) అనే పేరుతో కలెక్టరేట్‌లో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్. ఎస్పీ రవిశంకర్‌రెడ్డి. జాయింట్ కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. బ్లడ్ గ్రూపింగ్ విధానం పరిశీలించి ఎస్పీ, జేసీతో పాటు ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు వారి బ్లడ్ గ్రూప్‌లను పరీక్షించుకున్నారు. ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ రక్తం ఏ గ్రూపుకు చెందినదో తెలుసుకొని ఉండటం చాలా అవసరమన్నారు. త్వరలోనే నరసరావుపేటలో రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్ అందుబాటులోకి రానుందన్నారు. జిల్లాలోని అన్ని కళాశాలు, కమ్యూనిటీస్‌లలో బ్లడ్ గ్రూప్ తెలియని వారికి గ్రూప్ నిర్ధారించి వారి వివరాలను రికార్డ్ చేసి కార్డులు అందజేస్తారన్నారు. రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ డాక్టర్ కంజుల జగన్‌మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమం ప్రతి గ్రామం, మండలం, కళాశాలలు, పాఠశాలల్లో విద్యార్థిని విద్యార్థులు, సామాన్య ప్రజలకు కూడా పూర్తిగా ఉచితంగా నిర్వహిస్తామన్నారు.

ఈ బ్లడ్ గ్రూపింగ్ క్యాంప్ మీ ప్రాంతాలలో నిర్వహించాలని అనుకుంటే 91000 78576కి కాల్‌చేసి సంప్రదించాలని కోరారు. రెడ్‌క్రాస్ వైస్‌చైర్మన్ పీవీఎం శరత్‌బాబు, మేనేజింగ్ కమిటీ సభ్యులు కేఎంఎస్‌వీ శ్రీనివాస గుప్తా, బత్తుల మురళి, డాక్టర్ రహమతుల్లా, బ్లడ్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ మురళీధర్, జిల్లా అధికారులు, వలంటీర్స్ పాల్గొన్నారు.



కలెక్టరేట్ రక్తగ్రూపు పరీక్షించుకున్న బాలికకు కార్డు అందజేస్తున్న జిల్లా కలెక్టర్ శివశంకర్

వినుకొండను మోడల్ నియోజకవర్గంగా తీర్చి దిద్దుతా

ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు

వినుకొండ(నూజెండ్ల): నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా తీర్చి దిద్దుతామని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. పట్టణంలోని 29 వ వార్డులోని హనుమాన్‌నగర్ లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికి తిరిగి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను తెలియజేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పీఎస్ ఖాన్, వైస్ చైర్మన్‌లు తెల్లాకుల రాజేష్‌ఖన్నా, బేతం గాబ్రియేలు, కౌన్సిలర్లు షకీలా దస్తగిరి, ఎంఎస్‌కే బాషా, గంటా కాలేషా, ఆరె సామ్రాజ్యం, కాంట్రాక్ట్ గౌస్ భాష. నంది నరసింహారావు, పాపసాని బ్రహ్మయ్య, ఎం.ఎల్.రెడ్డి, కల్యాణ్, మార్కెట్ యార్డు చైర్మన్ బత్తుల వెంకటేశ్వర్లు యాదవ్, జడ్పీ కోఆప్షన్ మెంబరు గుండాల స్వెనోమ్, నరాళశెట్టిను, మున్సిపల్ కమిషనర్ వెంకయ్య, వైఎస్సార్ సీపీ నాయకులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు

సేవాలాల్ మహరాజ్ మందిరం శంకుస్థాపన



వినుకొండ(నూజెండ్ల): సుగాలీల ఆరాధ్యదైవం సేవాలాల్ మహారజ్ మందిరం, కమ్యూనిటీ హాలు నిర్మాణం చేపట్టడం తమ అదృష్టంగా భావిస్తున్నట్లు ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. పట్టణంలోని వెల్లటూరు రోడ్డులో సేవాలాల్ మహరాజ్, మందిరం, కమ్యూనిటీ హాలు నిర్మాణాలకు ఎమ్మెల్యే బొల్లా, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావుతో కలసి శంకుస్తాన చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సుగాలీల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అనీ రంగాలల్లో సుగాలీలకు ప్రాధాన్యతనిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఒక సుగాలీ మహిళకు మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి ఇచ్చినట్లు గుర్తు చేశారు. వినుకొండలో ఎస్టీలకు గురుకుల పాఠశాల, హాస్టల్ నిర్మాణం జరుగుతున్నట్లు చెప్పారు. రానున్న రోజుల్లో సుగాలీల అభివృద్ధికి పెద్దపీట వేసి అభివృద్ధి పథంలో నడిపిస్తామన్నారు. కార్యక్రమంలో సుగాలీ నాయకులు కృష్ణా నాయక్, సొసైటీ చైర్మన్ దుమావత్ గోవిందునాయక్, కాంతానాయక్‌లతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

నాడు–నేడు పనులను పరిశీలించిన ట్రైనీ కలెక్టర్

బొల్లాపలి: మండలంలోని ఘాటితండాను జిల్లా ట్రైనీ కలెక్టర్ కె.ఆర్. కల్పశ్రీ బుధవారం సందర్శించారు. తండాలోని ప్రాథమిక పాఠశాలలో నాడు-నేడు పనులను పరిశీలించారు. అసంపూర్తిగా ఉన్న నాడు-నేడు పనులను పరిశీలించి వివరాలను సేకరించారు. త్వరగా పనులు పూర్తిచేయాలని విద్యార్థులకు సౌకర్యాలు పూర్తిస్థాయిలో కల్పించాలని ఆదేశించారు. నాడు-నేడు పనులు అసంపూర్తిగా అసంతృప్తి వ్యక్తం చేశారు. గత ప్రధానోపాధ్యాయులు నిర్లక్ష్యంతో పనులు అసంపూర్తిగా మిగిలాయని, కొంత మేర నిధుల కొరత వలన జాప్యం జరిగిందని ట్రైనీ కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ తండా నుంచి స్పందనలో కలెక్టర్‌కు అందిన ఫిర్యాదు మేరకు రావడం జరిగిందని, కలెక్టర్ ఆదేశానుసారం విచారణ జరిపి నివేదికను అందజేస్తామని ట్రైనీ కలెక్టర్ తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రంలో నాణ్యతలేని పోషకాహారం అందజేస్తున్నారని తండావాసి ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టామన్నారు. అనంతరం వెల్లటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. కార్యక్రమంలో నరసరావుపేట అసిస్టెంట్ చైల్డ్ డెవలప్‌మెంట్ పీవో బి. మాణిక్యరావు, తహసీల్దార్ ఎన్. దుర్గేశ్వరరావు, ఇన్‌చార్జి ఎంపీడీవో షేక్ జిలానీబాషా, ఎంఈవో 2 కె. పార్వతి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఆర్.పద్మజారాణి, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్త, తండావాసులు పాల్గొన్నారు.



పనులను పరిశీలిస్తున్న ట్రైనీ కలెక్టర్, అధికారులు

శావల్యాపురంలో రైళ్లు నిలుపుదల చేయించాలి



శావల్యాపురం: పేరుకే శావల్యాపురం రైల్వే స్టేషను జంక్షన్ కాని రైళ్లు మాత్రమే ఆగవని మండల ప్రజలు నరసరావుపేట పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయుల ఎదుట వాపోయారు. బుధవారం మండలంలోని కొత్తలూరు గ్రామంలో శుభకార్యం నిమిత్తం వెళుతుండగా మార్గమధ్యంలో శావల్యాపురం గ్రామ ప్రధాన కూడలి మార్గంలో ఈపూరు మార్కెట్ యార్డు చుండూరి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మండల ప్రజలు ప్రత్యేకంగా కలిసి శావల్యాపురం రైల్వే స్టేషనులో రైళ్లు నిలుపుదల చేయటంటూ వినతిపత్రం అందజేశారు. రైల్వేస్టేషనులో 10 రైళ్లు రాకపోకలు కొనసాగిస్తాయని, రైళ్లు నిలుపుదల జరిగితే గణనీయంగా ప్రయాణికుల సంఖ్య పెరుగుతుందని తద్వారా ఆదాయ మార్గాలు పెరుగుతాయన్నారు. స్పందించిన ఎంపీ శ్రీకృష్ణదేవరాయులు మాట్లాడుతూ రైల్వే డీఆర్‌ఎంతో మాట్లాడి సమస్య పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటామన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఎంపీటీసీ సభ్యులు దేవనబోయిన పోతురాజు, బొందిలిపాలెం గ్రామసర్పంచ్ చింతా విజయ్‌కుమార్, వైఎస్సార్ సీపీ నాయకులు చిట్టేటి రవి, కొణతం ఏరుకలరెడ్డి, అల్లూరి వెంకట్రావు, అల్లూరి వెంకయ్య, వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు ఉన్నారు.

పెయింటింగ్ డబ్బాల వాహనం బోల్తా



యడ్లపాడు: మండలంలోని తిమ్మాపురం పరిధిలో 16వ జాతీయ రహదారిపై ఆటోబోల్తా పడిన సంఘటన బుధవారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం .. గుంటూరు నుంచి చిలకలూరిపేట వైపు పెయింటింగ్ డబ్బాలలోడుతు వస్తున్న ఫోర్‌వీల్ ఆటోకు తిమ్మాపురం చేపల చెరువు సమీపంలోకి రాగానే టైర్ పంక్చర్ అయింది. దీంతో వేగంలో ఉన్న ఆటో ఒక్కసారిగా అదుపుతప్పి పల్టీ కొట్టింది. ఖరీదైన రంగు డబ్బాలు కిందపడ్డాయి. ప్రమాదంలో ఆటో పాక్షికంగా దెబ్బతినగా, రంగులు రోడ్డు పాల య్యాయి. డ్రైవర్ ప్రసాద్ సురక్షితంగా బయటపడ్డాడు. నిత్యం ఎంతో రద్దీగా ఉండే హైవేపే ఆ సమయంలో వాహనాలు రాకపోవడంతో పెను ప్రమాదం తప్పిందంటూ స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు శావల్యాపురం బాలికలు

శావల్యాపురం: రాష్ట్ర స్థాయి బాల్‌బ్యాడ్మింటన్ క్రీడా పోటీల్లో 10 మంది విద్యార్థినులు ఎంపికైనట్లు శావల్యాపురం హైస్కూలు ప్రధానోపాధ్యాయురాలు బొడ్డపాటి విజయలక్ష్మి బుధవారం తెలిపారు. స్కూల్ గేమ్స్ విభాగంలో 10 మంది బాలికలు గత నెల 28న గవర్నమెంటు ఉర్దూ బాయ్స్ హైస్కూలు ఉమ్మడి గుంటూరు జిల్లా బాల్‌బ్యాడ్మింటిన్ గేమ్ నందు బాలికల విభాగంలో అండర్-14, అండర్-17 విభాగాల్లో ప్రథమస్థానం సాధించటంతో పాటు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. అండర్-14 విభాగంలో టి.అంజన, ఆర్.రత్నకీర్తన, శ్రీహర్షత, రవళీ, లలితా, అండర్-17 విభాగంలో ఆకుమళ్ళ సమీరా, కె.కావ్య, యం.లూధియా, వేముల దివ్య, ఉప్పు బసవరాణిలు ఎంపికైనారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన బాలికల జట్టు 4 నుంచి 6 వరకు పీఎస్ఆర్ నెల్లూరు జిల్లా అత్మకూరు జరిగే పోటీల్లో పాల్గొంటారని పీడీ రాధాకృష్ణమూర్తి తెలిపారు. ఎంపికైనా బాలికలను పాఠశాల ఉపాధ్యాయులు బెజవాడ నాగేశ్వరరావు, అబ్దుల్లా, భువనేశ్వరీ, నిర్మల, ఆదాంఖాన్, శ్రీకృష్ణ, రవి, శ్రీకాంత్ అభినందించారు.

ప్రభుత్వ హాస్టళ్లలో నూతన సదుపాయాలు ప్రారంభం

నరసరావుపేట: పట్టణంలోని రైల్వేస్టేషన్ సమీపంలో గల సోషల్ వెల్ఫేర్ బాలికల హాస్టల్, ఆనందనిలయం హాస్టల్‌లో రూ.4 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన మౌలిక వసతులను దాత రిటైర్డు ఐఎఫ్ఎస్ అధికారి జూపూడి ప్రసాదు బుధవారం ప్రారంభించారు. దీనికి ముఖ్యఅతిథిగా జాయింట్ కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాదు హాజరయ్యారు. ఈ రెండు హాస్టళ్లలో జూపూడి ప్రసాదు తన తల్లితండ్రులు డేవిడ్, నాగమ్మల జ్ఞాపకార్థం వారిపేర్లపై రూ.4 లక్షలతో వాటర్ ప్లాంట్, రెండు సింటెక్స్ ట్యాంకులు, పైపులు, రెండు హాస్టళ్లకు రంగులు వేయించారు. వీటిని జేసీ శ్యామ్‌ప్రసాదు పరిశీలించి అభినందించారు. కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగుతల సంక్షేమశాఖ అధికారి ఓబులు నాయుడు, పలువురు అధికారులు పాల్గొన్నారు.